నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

మంగళవారం 28 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 28, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 16



## కార్తిక వెలుగుల్లో బీఆర్ఎస్

బీఆర్ఎస్‌పై ఉన్న అభిమానాన్ని పోచంపాడ్ అమ్రాయి కాలనీవాసులు వినూత్నంగా చాటుకున్నారు. సోమవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా బీఆర్ఎస్, కేసీఆర్, వీపీఆర్ అక్షరాల ఆకారంలో దీపాలు వెలిగించి గులాబీ పార్టీకి మద్దతు తెలిపారు.
-మెండోరా,నవంబర్ 27



రోడ్‌షోకు తరలివచ్చిన అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న ఎమ్మెల్సీ కవిత, షకీల్

## రైతుబంధు కావాల్నా.. రాబందులు కావాల్నా..?

- కాంగ్రెస్ పార్టీది ఓట్లు దండుకునే విధానం
- సాధ్యం కాని హామీలతో మభ్యపెట్టే యత్నం
- 'బోధన్' ప్రచారంలో ఎమ్మెల్సీ కవిత ధ్వజం

13



## అనుమానాలు పటాపంచలు!

- అద్భుతంగా పదేండ్ల తెలంగాణ రాష్ట్రం
- ప్రజలందరి మద్దతు బీఆర్ఎస్‌కే..
- పేదింటికి కొండంత అండగా సీఎం కేసీఆర్
- కేసీఆర్ దార్శనికతతోనే ఇదంతా సాధ్యమైంది
- 'నమస్తే తెలంగాణ'తో ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి

వివరాలు 16లో




కాంగ్రెస్ వస్తే

# రైతు బతుకు ఆగమే




లోపలి పేజీల్లో

కాంగ్రెస్ పార్టీ రైతులపై పగబట్టినట్టున్నది. దర్జాగా బతుకుతున్న అన్నదాతలను ఆగం జేస్తున్నది. మూడు గంటల కరెంట్, ధరణి ఎత్తివేత, 10 హెచ్‌పీ మోటర్ల వంటి వ్యాఖ్యలు హస్తం పార్టీ వైఖరిని తేటతెల్లం చేస్తున్నది. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే పదేండ్ల కిందటి దుర్భర పరిస్థితులు తలెత్తడం ఖాయంగా కనిపిస్తున్నది. కాంగ్రెస్ పాలనలో ఎకరాకు లక్ష రూపాయలు పలుకని భూములు ఇవాళ ఊహించని స్థాయికి చేరాయి. ఏ పల్లెకు వెళ్లినా, ఏ మూలకు వెళ్లినా రూ.30 లక్షల పైనే పలుకుతున్నాయి. భూముల రేట్లు పెరగడానికి సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే కారణం. సాగునీటి సౌలభ్యం పెంచడం, 24 గంటల కరెంట్, ధరణితో భూములకు రక్షణ కల్పించడంతో భూమి విలువ అమాంతం పెరిగింది. ఫలితంగా రైతాంగం భరోసాతో బతుకుతున్నది. పొరపాటున కాంగ్రెస్‌కు అవకాశమిస్తే రైతు బతుకు మళ్లీ ఆగమవుతుంది. కరెంట్ కోతలు మొదలవుతాయి. ధరణి ఎత్తేస్తే రైతుల భూములకు రక్షణ లేకుండా పోతుంది. వాటి విలువ అమాంతం పడిపోతుంది. వలసలు మొదలై గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవడం ఖాయం. ఆలోచించకుండా ఓటేస్తే పదేండ్లకు ముందున్న పరిస్థితులు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన తలరాతను మార్చే ఓటును అభివృద్ధి చేసే వారికే వేయాలని సూచిస్తున్నారు. – కమ్మర్‌పల్లి, నవంబర్ 27

- హస్తం పార్టీ అడ్డగోలు ప్రకటనలు
- పొరపాటున అవకాశమిస్తే తిరోగమనమే..
- మూడు గంటల కరెంట్‌తో సాగుకు ముప్పే
- భూముల విలువ పడిపోవడం ఖాయం
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం
- ఆలోచించి ఓటేస్తేనే భవిష్యత్తు భద్రం